www.sakshieducation.com

This Question Paper contains 4 Printed Pages

**22T(A)**

# SOCIAL STUDIES, Paper - II

*(English version)*

**Parts A and B**

***Time : 2 Hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు:**

1. మీకివ్వబడిన 2 గం|| 45 ని||ల సమయంలో 15 ని||ల సమయం ప్రశ్నాపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.
2. మీకిచ్చిన జవాబు పత్రంలో **Part 'A'** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
3. భారతదేశ పటమును **Part 'A'** జవాబు పత్రానికి జత చేయాలి.

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 35***

**సూచనలు:**

*1.* **Part 'A'** లో మూడు సెక్షన్లు **I, II, III** ఉన్నాయి. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.

*2.* **Section-III** లోని ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు (Internal choice) కలదు.

## SECTION - I

**సూచనలు: :** *7×1=7 marks*

*(i)* **అన్ని** ప్రశ్నలకు సమాధానములు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు 1 మార్కు.

*(iii)* ప్రతి ప్రశ్నకు 1 లేదా 2 వాక్యాలలో సమాధానం రాయండి.

1. నైజీరియా నేటికీ సుస్థిర ప్రజాస్వామిక దేశంగా ఏర్పడకపోవడానికి గల ఏవైనా రెండు కారణాలను పేర్కొనుము.

2. భారత్, జపాన్ రాజ్యాంగ ప్రవేశికలలో గల రెండు పోలికలు వ్రాయండి.



www.sakshieducation.com

www.sakshieducation.com



3. 1917 రష్యా విప్లవానికి, భారత స్వాతంత్రోద్యమానికి గల రెండు భేదాలను రాయండి.

4. 'జియానిస్టు ఉద్యమం' ఉద్దేశ్యం ఏమిటి?

5. పంచశీల సూత్రాలలో రెండింటిని పేర్కొనండి.

6. సంకీర్ణ ప్రభుత్వం అనగా ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.

7. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 1969లో, 2001లో ఏర్పడిన రాజకీయ పార్టీలేవి?

## SECTION - II

*6×2=12 Marks*

**సూచనలు :** *(i)* **అన్ని** ప్రశ్నలకు సమాధానములు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **రెండు** మార్కులు.

*(iii)* ప్రతి ప్రశ్నకు **4** నుండి **5** వాక్యాలలో సమాధానాలు రాయండి.

8. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను తెలియచేసే ఏవేని రెండు నినాదాలు రాయండి.

9. పర్యావరణ ప్రాముఖ్యతను తెల్పుతూ ఒక కరపత్రంను తయారు చేయండి.

10. ఈ క్రింది పేరాను చదివి నీ అభిప్రాయం వ్రాయండి.

"పౌరహక్కుల ఉద్యమంలో నల్లజాతి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయితే ఈ ఉద్యమంలోనూ పురుషుల ఆధిపత్యం ఉందని, తమని ఎవరూ పట్టించుకోవటం లేదని వాళ్ళు భావించసాగారు. ప్రఖ్యాత వాషింగ్టన్ ప్రదర్శనలో ఒక్క మహిళను కూడా మాట్లాడనివ్వలేదు. మహిళల సమానత్వం కోసం మహిళలు పోరాడాలని వాళ్ళు భావించసాగారు."

11. ఈ క్రింది పేరాను చదివి నీ అభిప్రాయం వ్రాయండి.

"తక్కువగా ఉన్న, అంతరించిపోతున్న నీటి వనరులతో మెట్ట ప్రాంతంలోని పేద రైతులు వ్యవసాయ ఉత్పత్తిలో ప్రతిబంధకాలను ఎదుర్కొంటున్నారు. చేతివృత్తుల వాళ్ళు తమకు అవసరమైన వెదురు, కలప వంటి ముడి-సరుకులు అంతరించిపోవటంతో పాటు, తమ ఉత్పత్తులకు గిరాకీ లేకపోవటంతో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు."

12. తెలంగాణ అవుట్ లైన్ పటం గీయండి.



www.sakshieducation.com

www.sakshieducation.com



13. ఈ క్రింది పట్టికను పరిశీలించి, విశ్లేషించండి.

**పట్టిక : 2014 ఎన్నికలలో వివిధ పార్టీలు గెలిచిన లోక్‌సభ స్థానాలు.**

| క్ర. సం. | రాజకీయ పార్టీ | సాధించిన స్థానాలు |
|---|---|---|
| 1 | భారతీయ జనతా పార్టీ (BJP) | 282 |
| 2 | భారత జాతీయ కాంగ్రెస్ (INC) | 45 |
| 3 | తెలుగుదేశం పార్టీ (TDP) | 16 |
| 4 | తెలంగాణ రాష్ట్ర సమితి (TRS) | 11 |
| 5 | వామ పక్షాలు [CPI + CPI(M)] | 10 |

## SECTION - III

*4×4=16 Marks*

**సూచనలు:** *(i)* క్రింది **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

*(iii)* ప్రతి ప్రశ్నలో ఇవ్వబడిన రెండు ప్రత్యామ్నాయ ప్రశ్నలలో **ఒకదానిని** ఎన్నుకొని సమాధానం రాయండి.

*(iv)* ప్రతి ప్రశ్నకు 10 నుండి 12 వాక్యాలలో సమాధానం రాయండి.

*(v)* **17వ** ప్రశ్నలోని ప్రదేశాలను పటం నందు గుర్తించండి.

14. 20 శతాబ్దపు మొదటి సగంలో సంభవించిన ముఖ్యమైన పరిణామాలను పేర్కొని ఏవేని రెండింటిని వివరించండి.

**లేదా**

ఐక్యరాజ్యసమితిలో కొన్ని దేశాలకు వీటో అధికారం ఉండడం శాంతికి దోహదమా? విఘాతమా? చర్చించండి.

15. ఈ క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి విశ్లేషించుము.

భారతదేశం, పాకిస్తాన్‌ల సైనిక ఖర్చు




ఆధారం: స్టాక్ హోం అంతర్జాతీయ శాంతి పరిశోధన సంస్థ

22T(A) **P.T.O.**

**T**

www.sakshieducation.com

www.sakshieducation.com



**లేదా**

ఈ క్రింది బార్ గ్రాఫ్‌ను పరిశీలించి, విశ్లేషించుము.

**1950-2013 - 99 వరదలు**




**16.** "తెలంగాణ ప్రజల అనేక సమస్యలకు పరిష్కారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు." వివరించండి.

**లేదా**

"ప్రాజెక్టుల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వివరించండి.

**17.** మీకివ్వబడిన **ప్రపంచ పటంలో** క్రింది వానిని గుర్తించండి.

(*i*) ఫ్రాన్స్ రాజధాని

(*ii*) నేపాల్

(*iii*) ఇజ్రాయిల్

(*iv*) క్యూబా

**లేదా**

(*i*) ఫిన్‌లాండ్

(*ii*) పోలండ్

(*iii*) ఇటలీ రాజధాని

(*iv*) ఆమ్‌స్టర్ డం



www.sakshieducation.com